విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఆదివారం 19 జనవరి, 2025 | 4 పేజీలు

స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్‌లో పాల్గొన్న కందుకూరు డిఎస్‌పి బాలసుబ్రమణ్యం

ఫిబ్రవరి 6న

ఛలో శ్రీకాకుళం

ఏఐవైఎఫ్ నెల్లూరు జిల్లా కన్వీనర్ షేక్ మున్న

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: వెంకటేశ్వర పురం జనార్దన్ రెడ్డి కాలనీ 54 డివిజన్ లోని శాఖ కార్యాలయం వద్ద పోస్టర్లు ఆవిష్కరణ నెల్లూరు జిల్లా కన్వీనర్ షేక్ మున్న ఆధ్వర్యంలో జరిగింది. అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర 22వ మహాసభలు శ్రీకాకుళంలో ఫిబ్రవరి 6 నుండి 9 వరకు జరుగుతున్నాయని ఫిబ్రవరి 6న యువత నిరుద్యోగులతో భారీ బహిరంగ సభ కు యువత తరలిరావాలని అఖిల భారతీయ యువజన సమాఖ్య నెల్లూరు జిల్లా కన్వీనర్ షేక్ మున్న శ్రీకాకుళంలో జరగబోయే 22 రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గొడపత్రాలు విడుదల చేశారు ఈ సందర్భంగా మున్నా మాట్లాడుతూ మహాసభల సందర్భంగా ఫిబ్రవరి 6న భారీ ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని సభకు జిల్లా నలుమూలల నుంచి యువత నిరుద్యోగులు తరలి రావాలనికోరారు కూటమి ప్రభుత్వం వచ్చి 8 నెలలు కావస్తున్న ఖాళీ ఉద్యోగాల గురించి ఇప్పటివరకు ఒక్క ప్రకటన కూడా చేయలేదన్నారు ప్రతి ఏటా జనవరిలో జాబ్

2లో

స్వచ్ఛా ఆంధ్ర కార్యక్రమాల్లో

ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: ప్రజలందరి భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర సాకారమవుతాయని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు నగరంలోని విఆర్‌సి సెంటర్ నుండి మద్రాస్ బస్టాండ్ మీదుగా గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజర్యాలీ ప్రారంభించగా, మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు, వాకర్ అసోసియేషన్ సభ్యులు, వివిధ వర్గాల ప్రజలు భారీగా పాల్గొన్నారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ ప్రజలందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 722 గ్రామ పంచాయతీలతో పాటు అన్ని మున్సిపల్ కేంద్రాల్లో స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛత దివస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతినెల మూడో శనివారం ప్రత్యేకంగా జరిగే స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. స్వచ్ఛత పరిశుభ్రత అనేదికేవలంఒక రోజుతోఅయిపోయే కార్యక్రమంకాదని ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలనే లక్ష్యంతో ఉండాలన్నారు. మునిసిపల్, పంచాయతీ పారిశుద్ధ్య ఉద్యోగులుప్రతిరోజూవారి విధులు నిర్వహిస్తూనే ఉంటారని, అయితే సమాజంలోని అన్ని వర్గాలుమనఇంటిని, మనఊరిని, మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకుప్రతి నెలలో మూడోశనివారంనాడుప్రత్యేకంగా కొన్నిగంటలుకేటాయిస్తే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరికీ అవగాహన కలిగే విధంగా, ప్రజలందరి భాగస్వామ్యం ఉండేలా మీడియా కూడా చొరవ చూపాలన్నారు. పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రమాణాన్ని ప్రతి ఒక్కరూ ప్రాధాన్యతనిచ్చి పరిశుభ్రతను పాటించాలన్నారు. మనఇంటి నుండి పరిశుభ్రతను ప్రారంభిస్తే, దానిని మన

2లో

ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలో

సేవకులుగా పనిచేయటం గర్వకారణం

ఎంపీ వేమిరెడ్డి, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశంపార్టీకార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలోస్వర్గీయ నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నుడా చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ జడ్ శివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్యలు పాల్గొన్నారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు తెలుగుజాతికి గర్వకారణం, పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లో అధికారంలోకి వచ్చిన వ్యక్తిఎన్టీఆర్. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకున్నా చంద్రబాబు సంక్షేమం అభివృద్ధి రెండి టిని సమంగా చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారు. తాతకు మించి ప్రజలకు సేవ చేయాలని నారాలోకేష్ ముందుకెళుతున్నారు. ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలో సేవకులుగా పనిచేయటం గర్వకారణం. ఎన్టీఆర్ నినాదమైన

2లో

ప్రతి మూడవ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్'

విశాలాంధ్ర-ముత్తుకూరు: ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలలో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన ముత్తుకూరు మండలం పిడతా పోలూరు గ్రామంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనీ మొక్కలు నాటారు. ఇంకుడు గుంటలో రాళ్లు, ఇసుక వేసి సోక్ పిట్ పనులు ప్రారంభించారు. వర్మీ కంపోస్ట్ యూనిట్‌ను పరిశీలించారు. గ్రామస్తులతో కలిసి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు కొంత సమయం కేటాయించి స్వచ్ఛతా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రతి మూడవ శనివారం అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని, జిల్లాలో అందరూ భాగస్వాములు అయితే మంచి ఫలితాలు వస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఇళ్లలో వాడిన నీరు పరిసరాలలో నిల్వ ఉండకుండా ఇంకుడు గుంటలు నిర్మించుకోవాలని సూచించారు. ఒక్కో ఇంకుడు గుంటకు 6,000 ఖర్చు అవుతుందని ఉపాధి హామీ పథకం ద్వారా ఆసక్తి ఉన్నవారందరికీ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి మూడో శనివారం నాటికి అన్ని గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి సోక్ పిట్ నిర్మించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ ప్రాజెక్ట్ డైరెక్టర్ కు సూచించారు. వంటింట్లో వ్యర్థాలతో పైప్ కాంపోస్ట్ ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. స్మశాన వాటిక మెరక చేయించాలని, రైతులు పంట నిల్వ చేసుకునేందుకు గోడౌన్ నిర్మించాలని స్థానిక నాయకులు కలెక్టర్ ను కోరారు. 15 ఆర్థిక

2లో

ఛలో శ్రీకాకుళం

(మొదటి పేజీ తరువాయి) క్యాలెండర్ ఉంటుందని చెప్పి ఇప్పటివరకు ఏపీ శాఖలలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తారు అన్న విషయం ప్రకటించకుండా జాబ్ క్యాలెండర్ ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తుందన్నారు. తొలి సంతకం ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి డీఎస్సీ పై పెట్టినప్పటికీ ఇంకా కార్యరూపం దాల్చలేదన్నారు. తక్షణమే ఖాళీ ఉద్యోగాల కోసం జాబ్ కేలండర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతిని ఫ్రీ జోన్గా చేసి అన్ని ప్రాంతాల వారికి అమరావతిలో ఉద్యోగాలు సమాన అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఉద్యోగ ఉపాధి కోసం స్వయం ఉపాధి కోసం యువతకు కల్పించిన హక్కులు కోసం ఏఐవైఎఫ్ పోరాటం చేస్తుందని వారు తెలిపారు. ఫిబ్రవరి 6 నుండి 9 వరకు శ్రీకాకుళం నగరంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర 22వ మహాసభలు నిర్వహిస్తున్నామని ఫిబ్రవరి 6న జరిగే యువత నిరుద్యోగులతో భారీ ప్రదర్శన బహిరంగ సభ యువత నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వాసల మధు సయ్యద్ సర్దార్ గౌస్ బాషా కాజా ముత్యాలు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

భాగస్వాములు కావాలి

(మొదటి పేజీ తరువాయి) పిల్లలేముందుకు తీసుకెళ్తారన్నారు. వచ్చేమార్చి 31 నాటికి జిల్లాలో ఏఒక్క మారుమూల గ్రామంలో కూడా బహిరంగ బహిర్భూమిలేకుండా చూడాలని, అందరూ బాధ్యతగాతీసుకోవాలన్నారు. ఇటువంటి పరిశుభ్రత కార్యక్రమాలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సిద్ధిస్తుందన్నారు. మన ఒంటిని, ఇంటిని, ఊరిని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ కదలి వచ్చి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాకారానికి కృషి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజఅన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, స్థానిక నాయకులు కేతిరెడ్డి వినోద్ రెడ్డి, నూనె మల్లికార్జునయాదవ్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

గర్వకారణం

(మొదటి పేజీ తరువాయి) ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అందరూ పాటించాలి. అబ్దుల్అజీజ్ మాట్లాడుతూ తెలుగుజాతికి కీర్తిని తెచ్చి తెలుగువారందరికీ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు సినీరంగంలోనేకాక నిజ జీవితంలో కూడా నిజమైన నాయకుడిలా నిలబడ్డ వ్యక్తి నందమూరి తారక రామారావు. రంగులు పూసుకునేవ్యక్తి రాజకీయాల్లోకి వచ్చారని ఎన్టీఆర్ నుహేళన చేశారు.కానీ ఆయన రాజకీయ ముఖ చిత్రాన్నే మార్చేశారు. ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు పేదలకు కూడుగుడ్డ నీరువంటి సంస్కరణలు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్. నుడాచైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలనే అందరూ కొనసాగించారు. ఎన్టీఆర్ వారసుడిగా చంద్రబాబు ఆంధ్ర రాష్ట్రాన్ని గాడిలో పెట్టారు.పార్టీని లేకుండా చేస్తామని ఎంతోమంది ప్రగల్భాలు పలికి చివరికి ఏమిచేయలేకపోయారు. కార్యక్రమంలో మామిడాలమధు, మైనుద్దీన్, భూలక్ష్మి, రేవతి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, బ్రహ్మంగుప్తా, తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్'

(మొదటి పేజీ తరువాయి) సంఘం నిధులు గ్రామాలకు విడుదల అయ్యాయని వాటితో అవసరమైన పనులు చేపట్టాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో నాగమణి, గ్రామ సర్పంచ్ రాజ కుమారి, స్థానిక నాయకులు సురేష్ రెడ్డి, దండు శీను, మహేష్, శ్రీనివాస్, సురేష్, పెంచలయ్య, నాగిరెడ్డి, పొదుపు సంఘాల మహిళలు, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

చీపురు పట్టిన కావలి ఎంపిడిఓ శ్రీదేవి

విశాలాంధ్ర-కావలి రూరల్: స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన కావలి మండల అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీదేవి మండల పరిషత్ కార్యాలయం నుండి బ్రిడ్జి సెంటర్ కూడలి వరకు పారిశుద్ధ్య కార్మికులు, మహిళలు చేపట్టిన ర్యాలీలో ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి మరియు పంచాయతీ కార్యదర్శులుతో కలిసి బ్రిడ్జి సెంటర్లో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు.

ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి

విశాలాంధ్ర-వివవలూరు: మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పివలలూరులో అంకమ్మ దేవాలయం సెంటర్లో తెలుగుదేశం నాయకులు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి మండల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి అడపాల శ్రీధర్ రెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు అయిన సభలో శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి పేద ప్రజల కొరకు పాటు పడ్డారని అన్నారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తుమ్ముకుల శ్రీనివాసులు ఛానల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి సాగునీటి సంఘం అధ్యక్షులు బెజవాడ గోవర్ధన్ రెడ్డి తెలుగుదేశం నాయకులు ఎస్ సత్యం రెడ్డి పురంధర్ రెడ్డి సుధాకర్ పల్లం శేషమ్మ చలంచర్ల కామేశ్వరమ్మ ప్రజలు పాల్గొన్నారు.

కొండాపురం మండలంలో..

ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సూచనలతో కొండాపురం మండలంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని మండల నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు. కొండాపురం మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మండలంలోని అన్ని పంచాయతీల నాయకుల సమక్షంలో ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ వర్ధంతిలో మాజీ మండల ఉపాధ్యక్షుడు పోలినేని చంద్రబాబు నాయుడు పోలి నేని రమేష్ జిల్లా అధికార ప్రతినిధి యారవ కృష్ణయ్య జిల్లా రైతు కార్యదర్శి పోలినేనీ రమేష్ మండల తెలుగు యువత అధ్యక్షుడు దాసరి అశోక్ సర్పంచ్ మాచర్ల ఉపసర్పంచ్ వేములపాటి మణికుమార్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాంబాబు రైతు అధ్యక్షులు చెన్నుపాటి శ్రీనివాసులు గరిమిన పెంట గ్రామ అధ్యక్షులు అల్లిక మధు వల్లూరి వెంకటేశ్వర్లు జయంబు కనకయ్య ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉలవపాడులో..

మండల కేంద్రమైన ఉలవపాడులో నందమూరి తారక రామారావు వర్ధంతి పురస్కరించుకొని నివాళులర్పించారు ఈ సందర్భంగా అలగాయపాలెం చెందిన కోమట్ల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ తెలుగువాడి ఖ్యాతిని దశదిశల వ్యాపింప చేసి ప్రపంచంలో తెలుగు వాడి ఆత్మ గౌరవం నిలబెట్టిన మహనీయుడు నందమూరి తారక రాముడని అన్నారు. కార్యక్రమంలో పెల్లేటి వెంకట రామిరెడ్డి, కోమట్ల శ్రీనివాసులురెడ్డి, పులిపిర్లు ఏడుకొండలు, ద్వారం తిరుమల, గుమ్మడి శ్రీను, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు. అనంతరం కందుకూరులో ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొన్నారు.

రాపూరులో..

నటరత్న నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని రాపూరు మండల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాపూరు మండల టిడిపి అధ్యక్షులు దందోలు వేంకటేశ్వర రెడ్డి మండల నాయకులు నల్లపర్ల వేంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. కార్యక్రమంలో రాపూరు మండల నాయకులు కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సాయిద్, మూరం రెడ్డి మధుసూదన్ రెడ్డి,తేగచర్ల సాంబ శివారెడ్డి, గజరా వేణు గోపాల్, చింతగుంట రాజా, ఏపూరు కృష్ణా రెడ్డి, తూమాయి సర్పంచ్ మోహన్, బొజ్జనపల్లి సర్పంచ్ నాగభూషణ రెడ్డి, పంగిలి పెంచలయ్య, పాపయ్య, రమణమ్మ, గుండవోలు రవీంద్రారెడ్డి, స్వీట్ చాన్ బాషా, అహమ్మద్ బాషా, నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

కలిగిరిలో..

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసిన సేవలు అమోహమని మండల తెదేపా కన్వీనర్ బిజ్జం వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సూచనలతో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను కలిగిరిలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంచిపెట్టి, మొక్కలు నాటడం జరిగింది.

ముత్తుకూరులో..

నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, నీలం మల్లికార్జున యాదవ్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్కయ్య గారి ఏడుకొండలు, పల్లికొండ సీనయ్య, షఫీ ఉల్లా, బులిగర్ల శీను, సుంకర శ్రీనివాసులు, నాగార్జున యాదవ్, రమణమ్మ, తాళ్లపూడి శ్రీనివాసులు నాయుడు, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

పిడూరులో..

మనుబోలు మండలంలోని పిడూరు మిట్ట కాలనీ వద్ద శనివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ప్రముఖ సినీ నటులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ వీరాభిమాని మోచర్ల రమణయ్య ఆధ్వర్యంలో ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మోచర్ల సుందరయ్య గజ్జల హరి నల్ల మేకల చిట్టిబాబు గాలి మణి. తదితరులు పాల్గొన్నారు.

మనుబోలులో..

మనుబోలు తెలుగు దేశంపార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వర్ధంతిపురస్కరించుకుని శనివారం మండల కేంద్రమైన మనుబోలులో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి పార్టీ నాయకులు ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి. సొసైటీ అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య మాజీ సొసైటీ అధ్యక్షులు ముంగర విజయభాస్కర్ రెడ్డి కనుపూరు కాల్వ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వద్దినేని మస్తాన్ నాయుడు, కరియావుల మధు నాయుడు. బొబ్బేపల్లి సురేష్ నాయుడు, కరియాల మురళి నాయుడు, రైతు కార్యదర్శి రాయపాటి కిరణ్. కలికి రమేష్ రెడ్డి కలికి సుధీర్ రెడ్డి, పచ్చిపాల శ్రీకాంత్ రెడ్డి, కడివేటి పురంధర్ రెడ్డి, చెన్నూరు గిరి, వెడిచర్ల వెంకట రమణారెడ్డి, కలికి వేణు రెడ్డి, పొన్నూరు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జలదంకి మండలంలో..

ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సూచనలతో జలదంకి మండలంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు పులుగుంట మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో మండల సీనియర్ నాయకులు ఒంటేరు జయచంద్రారెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, కరియావుల అప్పలనాయుడు, వింత సుబ్బారెడ్డి, పులిగుంట మహేంద్ర రెడ్డి ఎన్టీఆర్ అభిమానులు, కూటమి పార్టీల నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహా రాజశ్రీ నెల్లూరు 6వ అదనపు జిల్లా మరియు ఫ్యామిలీ జడ్జి వారి కోర్టులో

FCOP. 249/2024

Madduluru Suresh - petitioner

Vs

Madduluru Alekhya - Respondent

To,

Madduluru Alekhya w/o Suresh D/o Veera raghavulu, Hindu, 35 years, residing at D.No.16/3/600, Back side Sri Chaithanya College, Muthyalapalem, Nellore

నోటీసు

పై నెంబరు గల కేసులో పిటీషనరు మీ నుండి విడాకులు కోరుతూ పిటీషను దాఖలు చేసియున్నందున సదరు విడాకుల పిటీషన్లో రెస్పాండెంట్కు నోటీసు నిమిత్తం తేది : 10-02-2025 దిన వాయిదా వున్నది. ఆ దినమున ఉదయం 10.30 గంటలకు మీరు గానీ, మీ తరపున వకీలు గానీ, హాజరు కావలెను. లేని యెడల మీ మీద పై తేదీన పై కోర్టు యందు ఈ విషయమై మీ పరోక్షమున తీర్మానించబడును.

సి.హెచ్.జితేంద్ర ఎం.బి.ఏ., ఎల్ఎల్బి., అడ్వొకేట్, నెల్లూరు

సబ్ జైలులో న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-కావలి: ఈ సదస్సకు ముఖ్యఅతిధిగా కావలి మండల లోక్ అదాలత్ ఆధ్యర్యంలో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో అడిషనల్ జుడిషియల్ ఫస్టు క్లాసు మేజిస్ట్రేట్ శ్రీ.జి.విక్రమ్ సిన్హ ముఖ్య అతిథిగా హాజరై అక్కడ వున్న ఖైదీలకు కొన్ని చట్టాలను వివరించారు. అలాగే సమాజంలో చెడు ప్రభావాలను విడిచి మంచి గా మెలగాలి అని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం వచ్చే ఉపాధి అవకాశాలు ఉపయోగించుకొని, సమాజంలో గౌరవంగా జీవితం గడిపాలని, పరివర్తన చెంది, క్షణికావేశంలో తప్పులు చేయకూడదు అని, అలాగే ఖైదీలకు అందిస్తున్న ఆహారం, సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయి ప్రసాద్, మెంబర్. పియల్ వి.అశోక్, జైలు సూపరింటెండెంట్ చిన సుబ్బయ్య, లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాకవి వేమన జయంతి నేడు



విశాలాంధ్ర-కొండాపురం: ప్రజాకవి యోగి వేమన జయంతి నేడు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి ఇలా తెలియజేస్తున్నారు. 1652-1730 మధ్యకాలంలో జీవించినట్లుగా చెప్పబడుతున్న వేమన ప్రజా కవిగా, గొప్ప సంఘసంస్కర్తగా తెలుగువారి గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచారన్నారు. ఆటవెలది చందస్సులో సమాజంలోని మూఢాచారాలు, కుటుంబ వ్యవస్థలోని లోటుపాట్లు, విగ్రహారాధన మొదలైన రుగ్మతలను పద్య రూపంలో తూర్పార బట్టిన సంఘసంస్కర్తగా పేర్కొన్నారు. అందరికీ అర్థమయ్యే చిన్న చిన్న పదాలతో పద్యాలను చెప్పడం వేమన ప్రత్యేకతగా తెలిపారు. మొదటి రెండు పాదాల్లో సూక్తిని చెబుతూ మూడో పాదంలో దానికి ఒక పోలికను జత చేసి విశ్వదాభిరామ వినురవేమ అనే మకుటంతో పద్యాన్ని ముగించడం వేమన శైలి అన్నారు. 3 శతాబ్దాల క్రితం సమాజం పట్ల వ్యవహరించాల్సిన తీరును వేమన చెప్పిన తీరు నేటికీ ఆచరణీయం అన్నారు. 1839లో సి.పి. బ్రౌన్ వేమన పద్యాలను పుస్తక రూపంలో తొలిసారిగా వెలుగులోకి తెచ్చినట్లుగా తెలిపారు. వేమన జయంతి సందర్భంగా అనంతపురం వేమన ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో 110 పాఠశాలల్లో విద్యార్థులకు వేమన పద్య పఠన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.

పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ వైభోగం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్ర మైన పెంచలకోన క్షేత్రం నందు శని వారం సందర్భంగా ఉదయం గం.4 శ్రీ స్వామి వారికి అభిషేకం, గం.10.30కి శ్రీ వార్లకు కళ్యాణ వైభోగంను కన్నుల విందుగా భక్తులు దర్శించుకున్నారు. సాయంత్రం గం.5.30. లకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారి కి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు, వేదపండితుల మంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్రదీపాలంకరణ సేవ (ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహిం చడమైనది భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా, అన్నదానం మొదలగు కార్యక్రమా లు ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది.

స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంపై ర్యాలీ

విశాలాంధ్ర-ఉదయగిరి: స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ సందర్భంగా ప్రజలకు అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు మండల ప్రజా పరిషత్ కార్యాలయం మండల విద్య వనరుల కేంద్రం సంఘమిత్ర కార్యాలయం అధికారులు సిబ్బంది కలిసి స్థానిక బస్టాండ్ వరకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ స్థానిక బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశములతో కార్యాలయాలు స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ కార్యక్రమమును ప్రారంభించారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం తప్పనిసరిగా ప్రభుత్వ కార్యాలయములను శుభ్ర పరచాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ షేక్ మస్తాన్ వలీ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్ రంగనాయకులు సంఘమిత్ర సీసీలు రత్నకుమారి అనిల్ శ్రీనివాసులు సచివాలయ కార్యదర్శి ప్రసన్న మహిళా పోలీస్ లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బోగోలుకు పూర్వ వైభవం తీసుకొస్తా: ఎమ్మెల్యే దగుమాటి

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలుకు పూర్వ వైభవం తీసుకొస్తానని, అందరి చూపు బిట్రగుంట వైపు ఉండేలా చేస్తానని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. బోగోలు పంచాయతీ కుమ్మరి వీధిలో యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే కు యువత ఘన స్వాగతం పలికారు. ముగ్గుల పోటీలు, వంటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బోగోలు, విశ్వనాధరావుపేట అనుసంధానం అయ్యేలా రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తామని తెలిపారు. కుమ్మరి గేట్‌ను అండర్ పాస్‌గా ప్రారంభించను న్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర సహకారంతో రైల్వే అనుబంధ పరిశ్రమలు తీసుకొస్తానని తెలిపారు. కేంద్రీయ విశ్వవిద్యాలయం బోగోలులో ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని, బోగోలులో త్వరలో ప్రభుత్వ హాస్పిటల్ నిర్మాణం కూడా చేపట్టనున్నామని అన్నారు. హిందూ స్మశానంను అభివృద్ధి చేస్తానని, చెరువులో గుండా చెంచులక్ష్మిపురం వెళ్ళడానికి బ్రిడ్జి ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, చిలకపాటి వెంకటేశ్వర్లు, సుధీర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

డిఆర్ఓ ఆధ్వర్యంలో శ్రమదానం

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: మన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కృషి చేస్తున్నారని జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కర రావు అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో డిఆర్ఓ ఆధ్వ ర్యంలో శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రంచేసారు. జిల్లాకలెక్టర్ ఆదేశాలమేరకు జిల్లా వ్యాప్తంగా వీధులు, డ్రైనేజీలు, నీటి వనరులు వాటర్ ట్యాంకులు కార్యాలయాలు, పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతు న్నారని అన్నారు. ఇకపై ప్రతి మూడవశనివారం స్వర్ణఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కలెక్టరేట్ కాంపౌండ్ లోజిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ సిబ్బంది, ఖజానా కార్యాలయం సిబ్బంది, జిల్లా సహకారకార్యాలయ సిబ్బంది, డిఆర్డిఏ కార్యాలయ సిబ్బంది కార్యాలయ కాంపౌండ్లో పిచ్చి మొక్కలను, చెత్త, వ్యర్థాలను తొలగించి పరిశుభ్రంచేశారు. ఈ కార్యక్రమంలోఏవో విజయ్ కుమార్, జిల్లా ఖజానా అధికారి గంగాద్రి, డిసిఓ గురప్ప, సిపిఓ నరసింహులు డిఐపిఆర్ఓ డిడి సదారావు ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛఆంధ్ర -స్వచ్ఛ దివాస్ పై అవగాహన...

విశాలాంధ్ర -మర్రిపాడు: మండల కేంద్రంలో శనివారం ఎంపీడీవో నాగేశ్వరప్రసాద్ ఆధ్వర్యంలో పలు కార్యాలయ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి ప్రధాన బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి ప్రధాన సెంటర్లో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండల కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఏర్పాటుచేసి నట్టు తెలిపారు.మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు పొదుపు మహిళలచే పర్యావరణ పరిశుభ్రతపై అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. మండల ప్రజలు పర్యావరణ పరిరక్షణలో భాగంగా పరిసారాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని రోడ్డుపై మురుగునీరు నిలువ లేకుండా చూసుకోవాలని సూచించారు. మన ఇంటి పరిసరాలు చుట్టూ పరిశుభ్రత పాటించి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ లో భాగం కావాలన్నారు. మండల ఇంచార్జి తాసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ మంచి కార్యక్రమంలో ప్రజలు పరిసరాల పరిశుభ్రత అందరూ భాగస్వాములు కావాలని ఇంటి చుట్టూ చెత్తాచెదరం లేకుండా చూసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

పంట నమోదు చేసుకున్న వారికే నష్టపరిహారం

విశాలాంధ్ర-ముత్తుకూరు: పంటలు వేసుకున్న రైతులు తమ పంటను ఈకేవైసీ నమోదు చేయించుకోవాల్సి ఉంటుందని ప్రకృతి విపరీత్యాలు సంభవించినప్పుడు అలాంటి రైతు లకు నష్టం వాటిలతే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి జ్యోత్స్నారాణి తెలిపారు. శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణం లో చలి తీవ్రత ఎక్కువగా ఉందని అందువల్ల పంట ఎదుగుదల కూడా తక్కువగా మొక్కలకు సూర్యరశ్మి చాలా అవసరమని మొక్కలకు అవసరమైనటు వంటి సూర్యరశ్మి ప్రోసిద్ధంగా ప్రస్తుతం ఉన్న వాతావరణ పరంగా లభించడం లేదని అందువలన రైతులు పొటాషియం ఎరువులు తగ్గించి, యూరియాను ఒకేసారి కాకుండా తరచూ మొక్కపై స్ప్రే చేయాలని సూచించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గురించి సభకు హాజరైన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు తెలియజేయడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు దేవీ కృప మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అందుకు అవసరమైన జాగ్రత్తలను కూడా వివరించడం జరిగింది. అలాగే గ్రామాలలో పారిశుద్ధ్య పనులు కూడా చేపట్టాలని ఆమె సూచించారు. ఈ సభకు ఎంపీపీ గండవరం సుగుణ అధ్యక్షత వహించగా వైస్ ప్రెసిడెంట్ పోలిరెడ్డి చిన్నపరెడ్డి, జడ్పిటిసి సభ్యులు బందెల వెంకటసుబ్బయ్య వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపరాదు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మద్యం సేవించి వాహనాలు నడపరాదని, బాధ్యత కలిగిన వారుగా వాహనాన్ని నడిపి ప్రమాద రహితంగా నిలవాలని వలేటివారిపాలెం ఎస్ఐ మరిడి నాయుడు అన్నారు. శుక్రవారం ఉదయం వలేటివారిపాలెం ఆంజనేయస్వామి దేవస్థానం సమీపంలో వాహనాలను తనిఖీ చేశారు. హెల్మెట్, లైసెన్స్ మరియు వాహనాలకు సరియైన పత్రాలు లేనివారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మరిడి నాయుడు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని అన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.డ్రైవింగ్ సమయంలో తమ కుటుంబాలను గుర్తుంచుకోవాలని, బాధ్యతాయుతంగా క్రమశిక్షణతో డ్రైవింగ్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలు చాలా వరకు నివారించవచ్చునని ఆయన చూసించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు వాహనం ముందు దేవుడు ఫొటో కన్నా మీ కుటుంబ సభ్యుల ఫొటో ఉంచుకోవడం శ్రేయస్కరం అని ఆయన చూసించారు.అనంతరం రోడ్డు భద్రత నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టీం విజేతకు బహుమతి ప్రదానం

విశాలాంధ్ర-గుడ్లూరు: స్థానిక గుడ్లూరులోని ఎమ్మెస్సార్ కాలేజీ వద్ద సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన గుడ్లూరు జూనియర్ హెూమ్ టీం ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి స్థానం విజేత దారకానిపాడు టీంకు కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ 15వేల రూపాయలు బహుమతిని ప్రకటించారు. వారి తరుపున మొదటి స్థానంలో గెలుపొందిన దారకానిపాడు టీం విజేతలకు పువ్వాడ వేణు, చుండూరు శ్రీకాంత్, తొకల ధనుష్‌ల చేతులు మీదుగా నగదు బహుమతి అందజేశారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించిన మన్నవ

విశాలాంధ్ర-కావలి: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వ విఖ్యాత, నటసార్వభౌమ, అన్నా నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం పెద్ద పవన్ రోడ్ లోని ఎన్టీఆర్ విగ్రహంకు టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మనవ రవిచంద్ర పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు సినీ నటుడుగా ఆయన చేసిన నటన, వేసిన వేషాలు తెలుగు ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని కొనియాడారు. దేవుడు ఎలా ఉంటారో తెలియదని కానీఎన్టీఆర్ వేసిన వేషధారణ లలో ఒక రాముడుని ఒక కృష్ణుడిని చూసి తెలుగు ప్రజలు తరించామన్నారు. అలానే తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలోనే అధికారంలోకి తెచ్చి పేదవాడికి కూడు, గూడు రెండు రూపాయల కిలో బియ్యం లాంటి సంక్షేమ పథకాలకు ఆధ్యుడు అయ్యారన్నారు. ఎన్టీఆర్ సేవలను గుర్తు చేస్తూ తెలుగుదేశం పార్టీని ప్రజలకు చెరువు చేస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు: భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే క్రీడలను అంతరించిపోకుండా ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయ కర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. శనివారం సర్వేపల్లి నియోజకవర్గ ముత్తుకూరు మండలంలోని పైనాపురంలో సంక్రాంతి సందర్భంగా స్థానికంగా ముగ్గుల పోటీలు, గోతాలాట, కబడి లాంటి క్రీడలను నిర్వహించడం జరిగింది. అందులో విజేతలకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న కొన్ని క్రీడలను భావితరాలకు అందించే విధంగా ప్రతిఒక్కరు కూడా పల్లెల్లో సంక్రాంతి సంబరాలలో మరుగున పడిపోతున్న ఆటలన్నింటినీ కూడా ఆడించి ప్రతిభను కనబరిచిన వారికి బహుమతులను అందజేసి మన ప్రాచీన క్రీడలను రాబోయే భావితరాలకు అందించే విధంగా ప్రయత్నం చేస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. క్రీడారంగాన్ని అన్నివిధాల ముందుకు తీసుకువెళ్లడం కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు, సందూరి శ్రీహరి, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, చిన్న, స్థానిక జనసేన నాయకులు కావలి మస్తాన్, తెలుగుదేశం నాయకులు స్థానిక సర్పంచ్ కావలి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూ ఆక్రమణలపై కొరడా ఝులిపిస్తున్న అధికారులు

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణం మద్దూరు పాడులో పెన్సిలా గ్రీన్ సిటీ వెంచర్ అక్రమ లే అవుట్ గా గుర్తింపు... పెనుశిల గ్రీన్ సిటీ లేఔట్ లో అక్రమాలను గుర్తించి జెసిబి సహాయంతో తొలగించిన మున్సిపల్ అధికారులు... మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ దగ్గరుండి వేసిన ఫ్లాట్స్ రాళ్లను తొలగింపు. మద్దూరుపాడు సర్వే నెంబర్ 208, 209, 210 దుంప భాస్కర్ రెడ్డి లే ఓట్లు 19 ఎకరాలు టీచర్స్ కాలనీ సర్వేనెంబర్ 1919లో 2.5 ఎకరాల లేవుట్‌లలో అధికారుల బృందం సర్వే చేపట్టింది.

పరిశుభ్రత ఎక్కడ ఉంటే అక్కడే ఆరోగ్యం

ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: వ్యక్తిగతశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా చాలా ముఖ్యమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిఅన్నారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ సందర్భంగా ఇందుకూరుపేట మండలం డేవిస్ పేటలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ఎంపీ వేమిరెడ్డి ప్రజలతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం భారీ మానవ హారంగా ఏర్పడి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారాన్ని రాష్ట ప్రభత్వం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ రోజుగా ప్రకటించిందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగస్వాములు అయి ప్రతి ఒక్కరు పరిశుభ్రత కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. దైనందిన జీవితంలో స్వచ్ఛతను ఒక అలవాటుగా మార్చుకోవాలని ఎంపి ప్రభాకర్ రెడ్డి సూచించారు. గ్రామస్థులు బహిరంగ బహిర్భూమికి వెళ్లకుండా మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలన్నారు. మరుగుదొడ్లు లేని వారికి అధికారులు త్వరితగతిన చర్యలుచేపట్టి నిర్మించుకునేలా చూడాలన్నారు. స్వచ్ఛత ఒక్కరోజుకు పరిమితం కాదని, ఇది మన జీవితంలో భాగం కావాలన్నారు. ప్రతి నెలా కొన్ని గంటలు కేటాయిస్తే స్వచ్ఛత సాధించడం పెద్ద విషయం కాదన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పాగావారి పాలెం గిరిజనకాలనీలో నిర్వహించిన ఎన్‌టీఆర్ వర్ధంతి కార్యక్రమం లో ఎంపీ వేమిరెడ్డి పాల్గొని ఎన్‌టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక గిరిజనులకు దోమతెరలు పంపిణి చేశారు. ఎంపి వేమిరెడ్డి మాట్లాడుతూమాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగు జాతి గర్వించదగ్గ మహా నాయకులని, ఆయన వల్లే తెలుగుజాతికి ఇంత గుర్తింపు వచ్చిందన్నారు. ఎన్‌టీఆర్ అనే మూడు అక్షరాలు ఆంధ్రప్రదేశ్ రాజకీయ దిశ దశలను మార్చాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వీరేంద్రనాయుడు, దువ్వూరు కల్యాణ్ రెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీ రెడ్డి, గుడి హరిరెడ్డి, ఇతర ముఖ్య నాయకులు, భారీ స్థాయిలో మహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పట్టణాన్ని చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం: ఇంటూరి, కంచర్ల

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు మున్సిపాలిటీ చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్ది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు..శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణంలోని ఎన్టీఆర్ బొమ్మ వద్ద గల మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ శాసనసభ్యులు దివి శివరాం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని మన ఇంటిని మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా పెట్టుకోవడమే మనము సమాజం అందిస్తున్న సేవా అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం జరుగుతుందన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ నేడు దేశం, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రదేశాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతినెల మూడవ శనివారాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ రోజుగా ప్రకటించింది అన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. జీవితంలో స్వచ్ఛతను ఒక అలవాటుగా మార్చుకోవాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సూచించారు. ఈ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ శాసనసభ్యులు దివి శివరాం మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గణపతి, పట్టణ ప్రణాళిక అధికారి సునీల్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, బాలాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మెరుగైన సమాజం కోసమే అక్షర పోరాటం.. అదే 'విశాలాంధ్ర' లక్ష్యం

విశాలాంధ్ర-కావలి రూరల్: మెరుగైన సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడడమే విశాలాంధ్ర దినపత్రిక అంతిమ లక్ష్యమని, ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు నిరంతర అక్షర పోరాటం సాగిస్తామని విశాలాంధ్ర బ్రాంచ్ మేనేజర్ సుబ్బరాయుడు తెలిపారు. శనివారం కావలి పట్నంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో ఆత్మకూరు, ఉదయగిరి కందుకూరు కావలి, కావలి రూరల్ విశాలాంధ్ర దినపత్రికకు చెందిన విలేకరులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి విశాలాంధ్ర తిరుపతి బ్రాంచ్ మేనేజర్ సుబ్బరాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి విశాలాంధ్ర నెల్లూరు బ్యూరో ఇంచార్జ్ దయా శంకర్, సబ్ ఎడిటర్ సెల్వరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ సుబ్బరాయుడు మాట్లాడుతూ విశాలాంధ్ర విలేకరులు సమాజం మార్పు కోసం పనిచేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధి నిజాయితీతో అక్షర పోరాటం సాగించాలని సూచించారు. సమాజంలో అవినీతి, అన్యాయంపై విశాలాంధ్ర దినపత్రిక నిరంతరం అక్షర పోరాటం సాగిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సుబ్బరాయుడుకు, నెల్లూరు బ్యూరో ఇంచార్జి దయా శంకర్‌కు సబ్ ఎడిటర్ సెల్వ రాజ్‌కు కావలి విశాలాంధ్ర ఇంచార్జ్ పసుపులేటి శ్రీనివాసులు పుష్పగుచ్ఛం అందజేసి దుస్సలువాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా విలేకరులకు సన్మాన గ్రహీతల చేతుల మీదగా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు, ఉదయగిరి కందుకూరు, కావలి విశాలాంధ్ర విలేకరులు వలేటివారిపాలెం రత్తయ్య, కందుకూరు రూరల్ మాల్యాద్రి, గుడ్లూరు సురేష్, కావలి పసుపులేటి శ్రీనివాసులు, కావలి రూరల్ కేదారి మాలకొండయ్య, బిట్రగుంట శ్రీనివాసులు, ఉలవపాడు నరేష్, జలదంకి వేణు పాల్గొన్నారు.